# అశోక్‌కుమార్, 365 రోజుల ఎండి

## జలమండలిలో ఘనసత్కారం



జలమండలి ఎండి అశోక్‌కుమార్‌ను మెమొంటోతో సత్కరిస్తున్న డైరెక్టర్లు గౌతంరెడ్డి, సత్యన్నారాయణ, ఇ.డి.హర్షవర్ధన్, పిఆర్ఓ రజ్వీ తదితరులు



జలమండలి ఎండినుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డ్రైవర్ టి.అశోక్

ప్రభాతవార్త, సిటీబ్యూరోహైదరాబాద్, డిసెంబరు 17:

365 రోజులూ నీటిసరఫరా అన్న లోగోతో నగర ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఎండి అశోక్‌కుమార్ ఇకపై 365డేస్ ఎండి అన్ని చెప్పాల్సిందేనని జలమండలి అధికారులు, సిబ్బంది ప్రశంసలు కురిపించారు. ప్రతిరోజూ నీటిసరఫరా ప్రతిపాదనల స్థాయినుంచి వత్తిళ్లు, వేధింపులకు గురిచేయకుండా సమన్వయంతో ప్రణాళికలు అమలుచేసి అటు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, నగర ప్రజల మన్ననలు పొందారని డైరెక్టర్లు గౌతంరెడ్డి, సత్యన్నారాయణలు ప్రశంసించారు. ప్రతిరోజూ నీటిసరఫరాపై జలమండలి ప్రత్యేకించి 365 డేస్ లోగోను రూపొందించింది. అదే తరహాలో జలమండలి పి.ఆర్.ఒ.సయ్యాద్ రజ్వీ ప్రత్యేకించి 365లోగోతో ఉన్న మెమొంటోను రూపొందించారు. బుధవారం సాహెబ్‌నగర్ రిజర్వాయరు ప్రాంగణంలో అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందచేసిన ఎం.డి.అశో క్‌కుమార్‌కు జలమండలి సిబ్బంది అధికారులు సమి ష్టిగా మెమొంటోను అందచేశారు. వాటర్‌బోర్డు నీలిరంగుతోనే ఉన్న లో గోను ప్రత్యేకంగా మలిచి రూపొందించారు. తనకు జరిగిన సత్కారానికి ఎండి అశోక్‌కుమార్ తనవంతుగా ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు కూడా ఇదే సహకారం తనకు అందుతుందన్న ధీమా వ్యక్తంచేశారు.

అదేవిధంగా ప్రాజెక్టుల విభాగంలో పనిచేసిన సిజిఎం మనోహర్, సురేష్, జనరల్ మేనేజర్‌లతోపాటు వేణుగోపాల్, అంజనీకుమార్ ఇతర మేనేజర్లు కూడా ఉన్నారు. ప్రాజెక్టులవిభాగంలో డ్యూటీలతో నిమిత్తంలేకుండా విశిష్ట సేవలందించిన డ్రైవర్లకు కూడా ప్రశంసా పత్రాలు అందాయి. ప్రాజెక్టుల డివిజన్-3లో పనిచేస్తున్న గ్రేడ్-2 సీనియర్ డ్రైవర్ టి.అశోక్ వరుసగా రెండోసారి కూడా ప్రశంసా పత్రం అందుకున్నాడు. దీనిపై వివిధ డివిజన్ల ఉద్యోగులు అధికారులు అశోక్‌ను అభినందించారు.